07-09-2023 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - విచార సాగర మంథనం చేసి శ్రీకృష్ణునికి మరియు పరమాత్మ శివునికి ఉన్న మహా వ్యత్యాసాన్ని స్పష్టం చేయండి"
(శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని)

ప్రశ్న:- బ్రహ్మాబాబా తమతో తాము ఏం మాట్లాడుకుంటారు? వారికి ఏ విషయంలో ఆశ్చర్యమనిపిస్తుంది?

జవాబు:- బ్రహ్మాబాబా తమతో తాము ఈ విధంగా మాట్లాడుకుంటారు - ఏం జరుగుతుందో తెలియడం లేదు, ఘడియ-ఘడియ శివబాబాను మర్చిపోతున్నాను. తండ్రి ప్రవేశించినప్పుడు స్మృతిలో ఉంటూ, తండ్రి వెళ్ళిపోతే స్మృతిని మర్చిపోవడం లేదు కదా. కానీ నేను వారి కుమారుడిని కదా, మరి స్మృతిని ఎందుకు మర్చిపోతున్నాను? నేను స్మృతి చేసినప్పుడే బాబా వస్తున్నారా ఏమిటి? ఈ విధంగా బాబా తమతో తాము మాట్లాడుకుంటూ ఆశ్చర్యపోతూ ఉంటారు.

పాట:- నీవు ప్రేమసాగరుడవు... (తూ ప్యార్ కా సాగర్ హై...)

ఓంశాంతి. శివబాబా కూర్చొని తమ చాలా కాలం తర్వాత కలిసిన పిల్లలకు - గీతా భగవంతుడు ఎవరు అన్నది అర్థం చేయిస్తారు. ఎందుకంటే ఈ సమయంలో భారత్ లో అజ్ఞానాంధకారము ఉంది. దీనిని ఘోర అంధకారము, అజ్ఞానాంధకారము అని అంటారు. మళ్ళీ జ్ఞానం యొక్క ప్రకాశము కావాలి. పరమపిత పరమాత్మయే జ్ఞానసాగరుడు అని మనుష్యులు నమ్ముతారు. అచ్ఛా, వారు జ్ఞానసాగరుడు, వారి నుండి ఏం లభిస్తుంది? నదుల నుండి నీరు లభిస్తుంది కావున అది నింపుకొని-నింపుకొని స్నానాలు కూడా చేస్తూ ఉంటారు. మీకు జ్ఞాన సాగరుడి నుండి ఏం లభిస్తుంది? ఒక బిందువు. తండ్రి వచ్చి పిల్లలకు అర్థం చేయిస్తారు - నేను జ్ఞాన సాగరుడను, మీకు బిందువును ఇస్తాను. ఏ బిందువు? కేవలం ఇలా చెప్తాను - నేను మీ తండ్రిని, మీరు నన్ను స్మృతి చేయండి, మేము మా శాంతిధామంలోకి, సుఖధామంలోకి వెళ్తాము అని భావించండి.

జ్ఞానసాగరుడు ఒక్క క్షణంలో జీవన్ముక్తిలోకి అనగా వైకుంఠంలోకి పంపిస్తారు. ఇంట్లో కూర్చొని ఉండగా కూడా దివ్యదృష్టిని ఇస్తారు. మనుష్యులైతే ఒకరికొకరు ఎదురు-ఎదురుగా దృష్టిని ఇచ్చుకుంటారు. బాబా అయితే ఇంట్లో కూర్చుని ఉండగానే సాక్షాత్కారం చేయిస్తారు. ఒక్క బిందువు లభించడంతో మీరు ఇక్కడి నుండి వెళ్ళిపోతారు. ఇక్కడ కూర్చుని-కూర్చుని ఉండగానే మీరు వైకుంఠంలోకి వెళ్ళిపోతారు. ఇప్పుడు తండ్రి కూర్చొని అర్థం చేయిస్తారు. గీతా భగవానుడు ఎవరు? వారు జ్ఞానసాగరుడు, నిరాకారుడు. మనుష్యులేమో శ్రీకృష్ణుడిని గీతా భగవానుడు అంటారు. శ్రీకృష్ణుడు జ్ఞానాన్ని వినిపించలేదు అని ఇప్పుడు మీరు అర్థం చేయించాలి. మొట్టమొదట ఈ విధంగా చెప్తూ ఉంటారు - శ్రీకృష్ణుడు తల్లి గర్భం ద్వారా జన్మించారు, కంసపురి ఉండేది, అప్పుడు - ఓ కంసా, నిన్ను హతమార్చేవాడు వచ్చేసాడు అన్న ధ్వని వినిపించింది. అందరూ అసురులే అని మీకు తెలుసు. కంసుడు, జరాసంధుడు, అకాసురుడు, బకాసురుడు మొదలైన పాపాత్ములందరి వినాశనము చేసేందుకు అతని జన్మను చూపిస్తారు. అలా శ్రీకృష్ణుడు జన్మించాడు. అతనేమో చిన్న పిల్లవాడు. మరి జ్ఞానాన్ని ఎప్పుడు ఇచ్చారు? వారు యుద్ధ మైదానంలో శ్రీకృష్ణునికి పెద్ద రూపాన్ని చూపిస్తారు, చిన్న రూపాన్ని చూపించరు. అలాగే శ్రీకృష్ణ జయంతి తర్వాత మళ్ళీ గీతా జయంతిని చూపిస్తారు. కొంత సమయం తర్వాత అతను ఎప్పుడైతే పెద్దవానిగా అవుతారో, అప్పుడు జ్ఞానాన్ని ఇచ్చి ఉండవచ్చు. జన్మ తీసుకున్నట్లుగా కూడా చూపిస్తారు. సమయం కూడా రాత్రి వేళ అన్నట్లుగా చూపిస్తారు. ఇక్కడ శివబాబా ప్రవేశించారు అన్నది మీరు చూస్తున్నారు. వారు ఎప్పుడు ప్రవేశించారు అన్నది ఎవరికీ తెలియదు. శివబాబా అయితే చిన్న పిల్లవానిగా అవ్వలేదు. వారు వృద్ధ వానప్రస్థావస్థలో వచ్చారు. వారు ఎప్పుడు వచ్చారు - ఆ తారీఖు లేదు. శ్రీకృష్ణునికి తిథి-తారీఖులు ఉన్నాయి మరియు అతను గర్భం ద్వారా జన్మించారు. ఇక్కడ శివబాబా అయితే జ్ఞానసాగరుడు. వారు పెద్దవానిగా అయి ఆ తర్వాత జ్ఞానాన్ని వినిపించడానికి, శివబాబా అసలు చిన్న పిల్లవానిగా అవ్వనే అవ్వరు. శ్రీకృష్ణుని జన్మ అయితే స్వర్గంలో జరిగింది. అతను ఎవరికీ రాజయోగాన్ని నేర్పించలేరు, ఎందుకంటే తాను స్వయమే ఒక రాజు. నిరాకారుడైన తండ్రే వచ్చి రాజయోగాన్ని నేర్పిస్తారు అని తప్పకుండా మీకు తెలుసు. వారు పతితులను పావనులుగా, రాజులకే రాజులుగా తయారుచేస్తారు.

ఆ హద్దులోని రాత్రి మరియు పగలు మరియు ఈ అనంతమైన రాత్రి మరియు పగలు, వీటి అర్థంలో తేడా ఉంది. ఇది

సంగమయుగము, ఇప్పుడు బ్రహ్మ రాత్రి పూర్తయి బ్రహ్మ పగలు మొదలవుతుంది. ఇది అనంతమైన రాత్రి, అజ్ఞానాంధకారము. సత్యయుగములో ప్రకాశము ఉంది. ఇది ఆ రాత్రికి సంబంధించిన విషయం కాదు. వారు శ్రీకృష్ణుని జన్మను రాత్రివేళలో జరుపుకుంటారు. అది హద్దు విషయము, ఇది అనంతమైన విషయము. తండ్రి అంటారు - నేను వస్తాను, నాకు తిథి-తారీఖులేమీ లేవు. కృష్ణుడు, రాముడు మొదలైనవారికైతే తిథి-తారీఖులు ఉన్నాయి. ముఖ్యమైనవారు ఇద్దరే.

ఇప్పుడు శ్రీకృష్ణ జయంతి వస్తుంది కదా. వారికి అర్థం చేయించాలి - కృష్ణుడైతే చిన్న పిల్లవాడు. రాత్రి మరియు పగలు బ్రహ్మ గురించి గాయనం చేయబడుతుంది. బ్రహ్మపగలులో శ్రీకృష్ణుడు ఉంటారు మరియు బ్రహ్మరాత్రిలో బ్రహ్మ ఉంటారు. బ్రహ్మయే మళ్ళీ శ్రీకృష్ణునిగా అవుతారు. వారు - కృష్ణుడు భగవంతుడు అని, వారు సర్వత్రా వ్యాపించి ఉన్నారు అని భావిస్తారు. కావున దీనిపై కూడా అర్థం చేయించాలి. మీరు జరిపేది శివజయంతి లేక శివరాత్రి అని అనండి. శివజయంతి అని అనడం కరక్ట్. ఇది కూడా అర్థం చేయించవలసి ఉంటుంది. వారు గర్భంలోకి అయితే రారు. సాధారణ తనువులోకి వస్తారు. శ్రీకృష్ణునివి 8 తరాలు కొనసాగుతాయి. బాల్యంలో అతడిని మోహన్ లేక కృష్ణుడు అని అంటారు. ఏ విధంగా ప్రిన్స్ ఆఫ్ వేల్స్ ఉంటారో, అలాగే ఇంద్రప్రస్థ రాజ్యములో మొట్టమొదటి సింహాసనం ఉంటుంది - అది ప్రిన్స్ ఆఫ్ ఇంద్రప్రస్థ్ ది (ఇంద్రప్రస్థ్ రాకుమారునిది). తర్వాత వారు రాకుమారుని నుండి రాజుగా అవుతారు. అప్పుడిక కృష్ణ అన్న పదము ఉండదు, మహారాజు అన్న పేరే గాయనం చేయబడుతుంది. శ్రీలక్ష్మి-నారాయణులను మహారాజు-మహారాణి అని అంటారు. కింగ్ అన్న పదము ఆంగ్లేయులది. అసలు పేరు మహారాజు-మహారాణి. అలాగని నారాయణుడు జ్ఞానాన్ని ఇచ్చారని కాదు. స్వయంవరం తర్వాత శ్రీకృష్ణుడే శ్రీనారాయణునిగా అవుతారు. ఇప్పుడు ఈ జ్ఞానసాగరుడైన శివుని పేరైతే మారదు. వీరికి ఒకటే పేరు ఉంది. వీరి రథమైతే పెద్దది. వీరు రావడంతోనే జ్ఞానాన్ని వినిపించడం మొదలుపెట్టారు. ఈ బ్రహ్మకు ఇంతకుముందు ఏమీ తెలియదు. వీరిలోకి వచ్చి ఉన్నారని, సాక్షాత్కారము చేయిస్తున్నారని, జ్ఞానాన్ని ఇస్తున్నారని అర్థమవుతుంది. ఈ సాక్షాత్కారము యొక్క రహస్యము మరియు ఈ జ్ఞానము మొదట్లో అర్థమయ్యేది కాదు. బాబా తమ అనుభవాన్ని తెలియజేస్తారు - మొదట్లో బనారస్ కు వెళ్ళినప్పుడు గోడలపై చక్రాలు మొదలైనవి గీసేవారు. ఇది ఏమిటి - అని అసలేమీ అర్థమయ్యేది కాదు. ఎందుకంటే వారు ఒక విధంగా పసి పిల్లవానిగా అయిపోయారు. కొత్త జన్మ తీసుకున్నారు కదా. అంటారు కదా - బాబా, నేను మీ 8-10 నెలల బిడ్డను అని, అలాగే నేను కూడా బిడ్డగా అయిపోయాను. కావున మొదట్లో ఏమీ అర్థమయ్యేది కాదు. ఆ జ్ఞానపు విషయాలు పేరు కానీ కలగాపులగం చేసి ఏమేమో వ్రాసేవాడిని. ఇప్పటికి నేర్చుకుంటూ-నేర్చుకుంటూ ఎన్ని సంవత్సరాలు అయ్యింది! ఇప్పుడు తండ్రి చెప్పే విషయాలు అర్థమవుతున్నాయి. పిల్లలు కృష్ణ జయంతి గురించి అర్థం చేయించాలి. చిత్రాలైతే కరక్టుగా ఉన్నాయి. వృక్షంలో బ్రహ్మ చిత్రము కూడా ఉంది. వెన్న అయితే ఇతను తినేస్తారు. ఇది విశ్వ రాజ్యాధికారమనే వెన్న. శ్రీకృష్ణుడు సత్యయుగ ప్రారబ్ధాన్ని తీసుకుని వచ్చారు. శ్రీకృష్ణుడు సత్యయుగ మొదటి రాకుమారుడు, తర్వాత అతని పిల్లలు కూడా రాకుమారులుగా అవుతారు. ఇది వారి ప్రారబ్ధము, ఇది కలియుగంలో లేదు. మరి ఈ సూర్యవంశపు ప్రారబ్ధాన్ని ఎవరు తయారుచేసారు? జ్ఞాన సూర్యుడు ఉదయించారు, అజ్ఞానాంధకారము వినాశనమైంది అని అంటూ ఉంటారు. జ్ఞానసాగరుడైతే శివబాబా. వారు వచ్చారు మరియు స్వర్గ స్థాపనను చేస్తున్నారు. వ్యత్యాసాన్ని తెలియజేయాలి. శ్రీకృష్ణుడు గర్భంలోకి ఎలా వచ్చారు. అక్కడ కంసుడు, జరాసంధుడు మొదలైనవారు ఉండేవారని చూపిస్తారు. కానీ అక్కడ (సత్యయుగంలో) అసురులు ఉండరు. అసురులు మరియు దేవతలకు యుద్ధం జరిగినట్లుగా చూపిస్తారు. అంటే తప్పకుండా అసురులు కలియుగ అంతిమంలో ఉంటారు, దేవతలు సత్యయుగ ఆదిలో ఉంటారు. వారి ఇరువురి మధ్యనైతే యుద్ధము జరగలేదు. మహాభారత యుద్ధము తప్పకుండా జరిగింది. దేవతలు ఇక్కడ ఉండరు. అసురులకు-అసురులకు మధ్యన యుద్ధం జరిగింది. ముసల్మానుల రాజ్యాన్ని కూడా చూస్తారు. తప్పకుండా యాదవులు, కౌరవులు, పాండవులు కూడా ఉన్నారు.

పాండవులు అహింసాయుతమైనవారు, యోగబలము కలవారు. ఇక్కడ రక్తపు నదులు ప్రవహిస్తూ ఉంటాయి. శత్రుత్వమైతే ఉంది కదా. పార్టిషన్ (విభజన) సమయంలో రక్తపు నది బాగా ప్రవహించింది కదా. సోదరుల మధ్యన యుద్ధం జరిగింది, సోదరులే కదా. వాళ్ళ మధ్యన యుద్ధం జరుగుతుంది, లేదంటే రక్తపు నదులు ఎలా ప్రవహిస్తాయి? వారు పరస్పరం ఒకరినొకరు హతమార్చుకుంటారు, ఖడ్గాలను ఉపయోగిస్తారు, అప్పుడే రక్తపు నది ప్రవహిస్తుంది. మరియు అది సంగమ సమయము. రక్తపు నదుల తర్వాత మళ్ళీ నేతి నదులు ప్రవహించనున్నాయి. శ్రీకృష్ణుడైతే చిన్న రాజకుమారుడు. అతడిని కూడా నిందించారు. అతడిని జ్ఞానసాగరుడు అని అనలేరు. సర్వగుణ సంపన్నులు, మర్యాదా పురుషోత్తములు... అనే మహిమ దేవతలకు చేయబడుతుంది. ఈ మహిమ పిల్లలకు జరగదు. మహిమ

అనేది ఎల్లప్పుడూ రాజు-రాణులకే జరుగుతుంది. వారేమో లక్ష్మీ-నారాయణులను సత్యయుగంలోకి మరియు శ్రీకృష్ణుడిని ద్వాపరయుగంలోకి తీసుకువెళ్ళారు. ఎంత పెద్ద పొరపాటు చేసారు! లక్ష్మీ-నారాయణుల బాల్య కథను కూడా ఎవరూ చెప్పలేరు. సీతా-రాములదైతే కనీసం ఎంతో కొంత చెప్తారు. కృష్ణుడి బాల్యం గురించి కూడా తప్పుడు విషయాలు చెప్తారు. ఎంతో కొంత సరైన కథను చెప్పండి కదా. లక్ష్మీ-నారాయణులకు సర్వగుణ సంపన్నులు, 16 కళల సంపన్నులు, సంపూర్ణ నిర్వికారీ, మర్యాదా పురుషోత్తములు, అహింసయే పరమ ధర్మంగా కలవారు... అని మహిమ గానం చేయబడుతుంది. అచ్ఛా, వారికి రాజ్యాన్ని ఎవరు ఇచ్చారు? మనుష్యుల పేర్లను విని తికమకపడతారు. లక్ష్మీ-నారాయణులు అని అనడంతో మీరు సత్యయుగంలోకి వెళ్ళిపోతారు. ఇది నరుని నుండి నారాయణునిగా తయారయ్యే కథ. దీనిని శ్రీకృష్ణునిగా తయారయ్యే కథ అని అనరు, దీనిని సత్యనారాయణుని కథ అని అంటారు, సత్యకృష్ణుని కథ అని అనరు. సత్యమైన బాబా, ఆ జ్ఞానసాగరుడు ఈ కథను వినిపిస్తారు. ఇది మొత్తం సృష్టి ఆదిమధ్యాంతాల కథ. ఇందులో శ్రీలక్ష్మీ-నారాయణుల కథ కూడా వచ్చేస్తుంది. వారి 84 జన్మల కథను చూపిస్తారు. శ్రీనారాయణుని కథ ద్వారా నావ తీరాన్ని చేరింది. తప్పకుండా తండ్రి కూర్చొని పిల్లలకు నరుని నుండి నారాయణునిగా తయారయ్యే సత్య కథను వినిపిస్తారు. శ్రీనారాయణుడైతే పెద్దవారు కదా. స్వయంవరానికి ముందు వారు ఎవరు? లక్ష్మీ-నారాయణులు అన్న పేరే ఉండేదా లేక ఇంకే పేరైనా ఉండేదా? వారు రాధే-కృష్ణులు, వారికి స్వయంవరం తర్వాత లక్ష్మీ-నారాయణులు అన్న పేరును పెట్టారు. బాబా ఇలా ఎస్సే (వ్యాసము) ఇస్తారు, అప్పుడు మీరు విచార సాగర మంథనం చేయాలి. మొట్టమొదటి పొరపాటు ఇదే. ఇప్పుడు ఇది కలియుగమని మీకు తెలుసు. యాదవులు, కౌరవులు, పాండవులు కూడా ఉన్నారు. సమయం కూడా కలియుగానిది. కలియుగం తర్వాత తప్పకుండా సత్యయుగం ఉంటుంది. తండ్రి అంటారు - నేను మార్గదర్శకునిగా అయి వచ్చాను, రావణుని సంకెళ్ళ నుండి విడిపించి తిరిగి తీసుకువెళ్ళడానికి. ఆత్మలనే తీసుకువెళ్తాను.

ఆత్మ మరియు పరమాత్మ ఎంతోకాలం దూరంగా ఉన్నారు... అని అంటూ ఉంటారు. కృష్ణుడు ఎంతోకాలం దూరంగా ఉన్నారు అని అనరు. ఈ మహిమ ఆ నిరాకారునిదే - ఎప్పుడైతే ఆ సద్గురువు మధ్యవర్తి రూపంలో లభించారో అప్పుడు సుందరమైన మిలనాన్ని జరిపారు. ఇక్కడైతే అందరూ గురువులే. సద్గురువు మధ్యవర్తిగా లభించారు... అన్న మహిమ ఉంది. సత్యమైన పరమపిత పరమాత్మ మధ్యవర్తి రూపంలో లభిస్తారు. ఒప్పందము మధ్యవర్తి ద్వారా జరుగుతుంది. ఇది నిశ్చితార్థం కూడా. ఆత్మలు మరియు పరమాత్మ వేర్వేరు. పరమాత్మ నిరాకారుడు, వారు వచ్చి వీరిలోకి ప్రవేశించి మీ నిశ్చితార్థము చేస్తారు. వారు స్వయం మధ్యవర్తిగా అవుతారు. పరమపిత పరమాత్మనైన నన్ను స్మృతి చేయండి అని అంటారు. ఈ శరీరంలో కూర్చొని చెప్తారు - నన్నొక్కరినే స్మృతి చేయండి, నేను మిమ్మల్ని మాయా రావణుడి నుండి విముక్తులను చేసి నాతో పాటు తీసుకువెళ్తాను, మీకు మళ్ళీ రాజ్యాన్ని ఇచ్చి నేను నిర్వాణధామంలో కూర్చుంటాను. కృష్ణుడు ఇలా అంటారా. ఈ విషయం ఆత్మ మరియు పరమాత్మలది. కృష్ణుడైతే చిన్న బాలుడు. అర్థం చేయించే విషయాలు ఎన్నో ఉన్నాయి. వీరిలోకి ఏ విధంగా ప్రవేశించారు అనేది బాబా అర్థం చేయించారు. ఇక తర్వాత - నేను రాజులకే రాజుగా అవుతాను అని భావించడం మొదలుపెట్టారు. విష్ణువు సాక్షాత్కారం జరిగినప్పుడు మనసులో ఎంతో సంతోషం కలిగింది. ఆ తర్వాత వినాశనం యొక్క సాక్షాత్కారం కూడా జరిగింది. కానీ అంతగా అర్థం కాలేదు. నీవు నరుని నుండి నారాయణునిగా అవుతావు అని బాబా సాక్షాత్కారాన్ని చేయించారు అని ఇప్పుడు అర్థం చేసుకున్నారు. కానీ ఆ సమయంలో అంత అర్థం కాలేదు. బాబా నిన్న రాత్రి అన్నారు కదా - ఏమి జరుగుతుందో తెలియడం లేదు శివబాబాను స్మృతి చేయడం మర్చిపోతున్నాను. బాబా ప్రవేశించినప్పుడు బాబా వచ్చారు అని భావించి స్మృతిలో ఉంటూ, మళ్ళీ బాబా వెళ్ళిపోతే మర్చిపోవడం లేదు కదా. పాయింట్లు వినిపించేటప్పుడు అనంతమైన తండ్రి వచ్చి వినిపిస్తున్నారు అని అనుభవమవుతుంది. కానీ నేను స్వయమే మర్చిపోతాను. నా స్మృతితోనే వారు వస్తున్నారా ఏమిటి? అలాగైతే నేను ఘడియ-ఘడియ స్మృతి చేస్తున్నాను అని అనాలా. వీరిలోకి వస్తే అందులో అందరి కళ్యాణమూ ఉంది. స్మృతియే ముఖ్యమైనది. వారు వచ్చినా, రాకపోయినా తండ్రిని తప్పకుండా స్మృతి చేయాలి. గీతా జయంతి తర్వాత కృష్ణ జయంతి ఉంటుందని తండ్రి అర్థం చేయించారు. మొదట శివ జయంతి, తర్వాత గీతా జయంతి, ఆ తర్వాత కృష్ణ జయంతి. శివుడు పెద్దవారు, వారు వచ్చి రాగానే గీతను వినిపిస్తారు. వారు చిన్నవారైతే కాదు. మనం ఎలా అర్థం చేయించాలి అని ఈ విషయాల గురించి విచార సాగర మథనం చేయాలి.

మొదట ఆలోచించండి - శివ అని ఎవరిని అంటారు, వారి రాత్రిని జరుపుతున్నారు. సత్యయుగము శ్రీకృష్ణుని రాజధాని. నరుని నుండి నారాయణునిగా అయ్యే జ్ఞానాన్ని అయితే తప్పకుండా తండ్రే ఇస్తారు, వారు నాలెడ్జ్ ఫుల్. ఇంకెవ్వరినీ నాలెడ్జ్ ఫుల్ అని అనరు. భగవంతుడు నాలెడ్జ్ ఫుల్, రచయిత, బీజరూపుడు. వారే డ్రామా జ్ఞానాన్ని

వినిపిస్తారు. డ్రామా ఎప్పుడు ప్రారంభమవుతుంది మరియు ఎప్పుడు పూర్తవుతుంది, ఇది ఎవ్వరికీ తెలియదు. సత్యయుగం నుండి కలియుగాంతం వరకూ ప్రపంచ చరిత్ర మరియు భౌగోళికము ఏ విధంగా రిపీట్ అవుతుంది, ఇది ఎవరూ అర్థం చేయించలేరు. ఎవరైతే త్రికాలదర్శులో వారే వినిపించగలరు. ఒక్కరు తప్ప ఇంకెవ్వరూ త్రికాలదర్శులు కారు. వారే మిమ్మల్ని త్రికాలదర్శులుగా తయారుచేస్తారు. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. మాస్టర్ నాలెడ్జ్ ఫుల్ గా మరియు త్రికాలదర్శులుగా అయి శ్రీకృష్ణుడు మరియు పరమాత్మ శివుని మధ్య గల మహా వ్యత్యాసాన్ని స్పష్టం చేసి ఘోర అంధకారం నుండి తొలగించే సేవను చేయాలి.

2. బాబా ఏ వ్యాసములనైతే ఇస్తారో, వాటిపై విచార సాగర మంథనం చేయాలి. ఎవరికి ఏ విధంగా అర్థం చేయించాలి అని ఆలోచించాలి.

వరదానము:- బుద్ధి యొక్క చమత్కారము ద్వారా ఆకారునిలో సాకారుని అనుభవము చేసే హృదయాభిరామునికి ప్రియమైనవారిగా కండి

చాలా మంది పిల్లలు చివరిలో వచ్చారు కానీ ఆకార రూపము ద్వారా కూడా సాకార రూపాన్నే అనుభవము చేస్తారు. మేము సాకారములో పాలన తీసుకున్నాము మరియు ఇప్పుడు కూడా తీసుకుంటూ ఉన్నాము అని అనుభవముతో చెప్తారు. ఆకార రూపములో సాకారుని అనుభవము చెయ్యటము, ఇది బుద్ధి యొక్క తపనకు, స్నేహానికి ప్రత్యక్ష స్వరూపము. ఇది కూడా బుద్ధి యొక్క చమత్కారానికి ఋజువు. ఇటువంటి పిల్లలే హృదయాభిరామునికి సమీపంగా ఉండే హృదయాభిరాముని ప్రియులు, వీరి హృదయములో సదా - వాహ్ నా బాబా వాహ్ అన్న ఈ పాటే మ్రోగుతూ ఉంటుంది.

స్లోగన్:- త్యాగీ ఆత్మల ప్రతి కర్మ మరియు అడుగులో సఫలత ఇమిడి ఉంది.